అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

అధికారులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, డిసెంబర్ 13 : నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూరి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో జరిగిన జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గం పరిధిలోని హమాలీబస్తీ, రామస్వామి కాంపౌండ్, సజ్జన్‌లాల్ స్ట్రీట్ ప్రాంతాల్లో సీవరేజీ, మంచినీటి పైపులైన్ల నిర్మాణాలు నత్తనడకన నడుస్తున్నాయని త్వరితగతిన ఈ పనులను పూర్తి చేస్తే ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన రోడ్డు, పుట్‌పాత్ పనులను వెంటనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బేగంపేట్ ఓల్డ్ కస్టమ్స్ బస్తీలోని గ్రేవ్ యార్డ్ నిర్మాణ పనులను కూడా మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కొత్త పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియలను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, జలమండలి సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, సురేష్, సంధ్యారాణి, డీఈ బ్రహ్మారెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, డిప్యూటీ ఈఈ ఆంజనేయులు, ఏఈలు నవీన్, ఎలక్ట్రికల్ డీఈ శ్రీధర్, స్ట్రీట్ లైట్స్ డీఈ ప్రసన్న, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

జ్ఞాపిక బహూకరణ

తిరుగులేని ప్రజా మద్దతుతో సనత్‌నగర్ చరిత్రను తిరగరాస్తూ హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను అమీర్‌పేట్ గాయత్రీనగర్‌కు చెందిన వినోద్, శివలు మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి జ్ఞాపికను బహూకరించారు. – అమీర్‌పేట్, డిసెంబర్ 13

మేనేజ్‌మెంట్ విద్యకు డిమాండ్

అమీర్‌పేట్, డిసెంబర్ 13: మేనేజ్‌మెంట్ విద్యకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా, విద్యార్థుల భవిష్యత్ ఉద్యోగాలకు తగిన విధంగా ఆధునిక మేనేజ్‌మెంట్ విద్యను అందించేందుకు 73 ఏళ్ల సుదీర్ఘమైన విద్యానుభవం ఉన్న భద్రుకా ఎడ్యుకేషనల్ సొసైటీ బుధవారం భద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (బీఎస్ఎం)ను ప్రారంభించింది. బేగంపేట్‌లోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో భద్రుకా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీకిషన్ భద్రుకా, భద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ ప్రభు అగర్వాల్ తదితరులు కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీకిషన్ భద్రుకా, డీన్ డాక్టర్ ప్రభు అగర్వాల్‌లు మాట్లాడుతూ నాణ్యమైన మేనేజ్‌మెంట్ విద్యను అందిస్తున్న పాఠశాలల దూరాన్ని తగ్గించేందుకు విద్యార్థులకు ప్రపంచ స్థాయి మేనేజ్‌మెంట్ నిపుణుల ద్వారా తరగతులు నిర్వహించేందుకు బీఎస్ఎం కట్టుబడి ఉందన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో దుర్గాభవానీ నగర్, గౌతమ్‌నగర్ ప్రాంతాలకు చెందిన భక్తులకు, అయ్యప్పస్వాములకు నీటి సమస్యలు తీర్చేందుకు స్థానిక బీఆర్ఎస్ నేత తన్నీరు రాములు సహకారంతో వేసిన బోర్‌వెల్‌ను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు రాములుతో పాటు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు. –బంజారాహిల్స్,డిసెంబర్ 13:

శుభాకాంక్షలు: అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్ నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్, ఆనంద్ గౌడ్, రజినీ, మహిళా నాయకురాలు నాగలక్ష్మి, గీత, సరిత, పద్మ ఉన్నారు. – ఖైరతాబాద్, డిసెంబర్ 13 :

పార్కింగ్ చేసి ఉన్న వాహనాలే టార్గెట్

వాహనాల దొంగ అరెస్టు....కేసు నమోదు

ఖైరతాబాద్: పార్కింగ్ చేసి ఉన్న వాహనాలే అతడి టార్గెట్. మూడో కంటికి తెలియకుండా తస్కరిస్తుంటాడు. పలువురు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం అతడిని అరెస్టు చేశారు. ఖైరతాబాద్ సీఐ బాలగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం..ఎంఎస్ మక్తాకు చెందిన నలుగురోళ్ల సాయికుమార్ అలియాస్ సాయి (25) నిరుద్యోగి. తప్పుదోవలో డబ్బులు సంపాదించేందుకు వాహనాల దొంగతనాన్నే వృత్తిగా ఎంచుకున్నాడు. పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను టార్గెట్ చేస్తూ వాటిని అపహరిస్తున్నాడు. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, పంజాగుట్ట, సైఫాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కో వాహనాన్ని దొంగతనం చేశాడు. డీఐ పి. ధర్మారావు నేతృత్వంలో డీఎస్సై ఎ. మధుసూదన్ బృందం సాయికుమార్‌ను అదుపులోకి తీసుకొని రెండు ఆటోలు, మరో రెండు బైక్‌లను సీజ్ చేశారు. నిం దితుడిని పట్టుకున్న పోలీసుల బృందాన్ని డీసీపీ డి. శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ ఆనంద్, సైఫాబాద్ డివిజన్ ఏసీపీ సంజయ్ కుమార్‌లు అభినందించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, Mr.**Chennoju-Vamshi,** this notice is hereby given to the general public that my client is intending to purchase the property being H.No.6-2-140, on Plot No.5, admeasuring 180 Sq.Yds, consisting of Ground + First Floor with a built up area of 2780 Sq.Fts, & Shop with a built up area of 200 Sq.Fts, in Sy.No.No.120, situated at Shobana Colony, Road No.3, Balanagar Village and Mandal, Medchal - Malkajgiri District from Mr.M.SivaNagi Reddy, who has purchased the same vide a Registered Sale Deed bearing document No.13844 of 2016 dated 14.12.2016 from Mr.M.Srinivas who in turn acquired the same vide a Registered Gift Settlement Deed bearing document No.6172 of 2016 from his mother Mrs.M.Savithri; who in turn has purchased the property through two Registered Sale Deeds Doc.No.1336 of 1977 and 770 of 1983.

Further it is informed that to my client that the original Registered Sale Deed bearing document No.1336 of 1977 in favour of Mrs.M.Savithri is lost/misplaced and is not available in original with the present owner i.e Mr.M.SivaNagi Reddy.

It is informed that, any person who has found or who finds the above mentioned Title deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 7 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Further it is informed that, my client is intending to avail a loan from PNB Housing Finance Limited to purchase the property; as otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- **K.RAMRATAN REDDY,** Advocate
#A 4/B,Ground Floor,Vikrampuri Colony,
Secundrabad-500 009
Cell: 9390399911,Email:K3r.advocate@gmail.com

డిప్యూటీ సీఎంను కలిసిన కాంగ్రెస్ నేతలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను బుధవారం ఆయన నివాసంలో సీతాఫల్‌మండికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ వాహిదుద్దీన్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. – సికింద్రాబాద్

17న పార్క్‌హయత్‌లో ఎలానర్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ షో

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బంజారాహిల్స్,డిసెంబర్ 13: ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారులకు చేయూతనిచ్చేందుకు ఈ నెల 17న బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో 'ఎలానర్ ఇంటర్నేషనల్' పేరుతో ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని మార్క్స్ మీడియా సెంటర్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్యాషన్ షోకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు సబితారెడ్డి వివరించారు. దేశంలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన లేటెస్ట్ డిజైన్లను ఈ ఫ్యాషన్ షోలో ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈ ఫ్యాషన్ షో ద్వారా వచ్చే నిధుల్లో కొంతభాగాన్ని హైదరాబాద్‌లోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు అవసరమయ్యే వస్తువులను అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాషన్ షోకు సంబంధించిన బ్రోచర్లను ప్రముఖ డిజైనర్ శ్రవణ్‌కుమార్, మోడల్స్‌తో కలిసి ఆవిష్కరించారు.

కృష్ణా పెరల్స్ సంస్థకు.. లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని మార్క్స్ మీడియా సెంటర్‌లో అవార్డు ప్రదర్శిస్తున్న కృష్ణా పెరల్స్ నిర్వాహకులు

బంజారాహిల్స్,డిసెంబర్ 13: హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల సంస్థ కృష్ణా పెరల్స్ అండ్ జువెలర్స్‌కు ప్రతిష్టాత్మక తెలంగాణ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో బెస్ట్ రిటైల్ కంపెనీగా అవార్డు లభించిందని సంస్థ నిర్వాహకులు దేవేందర్ కుమార్, అంకిత్ అగర్వాల్ తెలిపారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని మార్క్స్ మీడియా సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవేందర్ కుమార్ మాట్లాడుతూ..ఇటీవల నగరంలో జరిగిన వరల్డ్ క్వాలిటీ కాంగ్రెస్ సదస్సులో భాగంగా జువెలరీ విభాగంలో కృష్ణా పెరల్స్ అండ్ జువెలర్స్‌కు బెస్ట్ రిటైల్ కంపెనీగా అవార్డు వచ్చిందన్నారు. ఎన్నో ప్రముఖ సంస్థలతో పోటీపడి ఈ అవార్డును దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

నిమ్స్‌లో 'సార్థక్' సదస్సు

సదస్సులో పాల్గొన్న వైద్యులతో యెతేంద్ర యాదవ్ తదితరులు

ఖైరతాబాద్, డిసెంబర్ 13 : నిమ్స్, హెల్పేజ్ ఇండియా సంస్థ సంయుక్తాధ్వర్యంలో బుధవారం నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో వృద్ధాశ్రమ ప్రతినిధులతో 'సార్థక్' పేరిట సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, హెల్పేజ్ ఇండియా తెలంగాణ, ఏపీ ఇన్‌చార్జి యెతేంద్ర యాదవ్‌తో కలిసి వృద్ధుల మానసిక క్షేమం కోసం సామాజిక బాధ్యత అనే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ స్టాన్లీ ఓగూరి, నిమ్స్ వైద్యులు డాక్టర్ వైఎస్ఎన్ రాజు, డాక్టర్ మనీషా, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మధు వంశీ పాల్గొన్నారు.